క్లుప్తంగా

పశు పోషకులు అప్రమత్తం

జయంతి(వీరులపాడు): పశువులకు వచ్చే వ్యాధుల పట్ల పశు పోషకులు అప్రమత్తంగా ఉండాలని గరికపాడు కేవీకే శాస్త్రవేత్త రాజశేఖర్ హెచ్చరించారు. మండలంలోని జయంతి గ్రామంలో పశు సంవర్ధక శాఖ, కేవీకే, రిలయన్స్ ఫౌండేషన్ సంయుక్తాధ్వర్యంలో మంగళవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమపై ఆసక్తి పెంపొందించుకోవాలన్నారు. అనంతరం పశు వైద్యాధికారులు సుమంత్ రెడ్డి, జశ్వంత్ రెడ్డి పశువులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు సత్యనారాయణ రెడ్డి, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు వీరభద్రం, రాకేష్, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా బతుకమ్మ సంబరాలు



జగ్గయ్యపేటఅర్బన్: స్థానిక బతుకమ్మ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి శ్రీచంద్రమౌళీశ్వరస్వామి ఆలయం(పెద్ద శివాలయం)లో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు కనులపండువగా సాగాయి. వివిధ రకాల పుష్పాలతో తయారుచేసిన అందమైన బతుకమ్మలతో పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళలు పూజలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మ గేయాలు ఆలపిస్తూ చేసిన నృత్యాలు చేశారు. కమిటీ ప్రతినిధులు కొప్పు అనంతరాజా, తులసి సుబ్బరావు, నోముల శివకుమార్, యర్రా శ్రీనివాసరావు, సభ్యులు పాల్గొన్నారు.

లింగగూడెం(పెనుగంచిప్రోలు): మండలంలో బతుకమ్మ సంబరాలు వైభవంగా జరుగుతున్నాయి. సంప్రదాయాలను గౌరవిస్తూ బతుకమ్మ సంబరాల్లో భాగంగా మహిళలు పెద్ద సంఖ్యలో రంగురంగుల పూలతో, ఆకులతో బతుకమ్మలను తయారు చేసి గ్రామంలో ఆట, పాటల మధ్య మునేరులో నిమజ్జనం చేశారు. మంగళవారం రాత్రి లింగగూడెం, ముండ్లపాడు, ముచ్చింతాల గ్రామాల్లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.

పంట యాజమాన్య పద్ధతులపై అవగాహన

నందిగామ: సరైన యాజమాన్య పద్ధతుల ద్వారా పంటను సాగు చేయడం వలన తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు పొందవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రాజశేఖర్ అన్నారు. మండలంలోని కేతవీరునిపాడు గ్రామంలో మంగళవారం పత్తి పంటలో సస్యరక్షణ చర్యలు, యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు పత్తి పొలాలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. అనంతరం శాస్త్రవేత్త మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు సక్రమంగా కురవకపోవడం వలన పత్తి పంట బెట్టను ఎదుర్కొంటున్న పరిస్థితి ఉందన్నారు. ఈ తరుణంలో పంటకు ఒక శాతంయూరియా ద్రావణం, సూక్ష్మ పోషకాలు అందిస్తే దిగుబడులు తగ్గకుండా ఉంటాయన్నారు. ముఖ్యంగా పత్తి పంట ప్రస్తుతం కీలక దశలో ఉందన్నారు. ఈ తరుణంలో తప్పనిసరిగా వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు, సలహాలతో పంటకు అవసరమైన యాజమాన్య పద్ధతులు చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు మస్తాన్, గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

క్రీడలతో ఉపాధి, ఉద్యోగావకాశాలు

పెనుగంచిప్రోలు: క్రీడలతో ఉపాధి, ఉద్యోగావకాశాలు లభిస్తాయని ఎస్ఐ సీహెచ్‌కే దుర్గాప్రసాద్ అన్నారు. స్థానిక కేవీఆర్ జెడ్పీ హైస్కూల్‌లో మంగళవారం జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటు చేసిన దివంగత సామినేని విశ్వనాథం, పద్మావతి టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎంపీపీ మార్కపూడి గాంధీ, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణితో కలిసి ప్రారంభించారు. టోర్నమెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ టోర్నీలో విజేతలకు వరుసగా రూ.20,116, రూ.15,116, రూ.10,116, రూ.7,116 నగదు బహుమతి అందిస్తామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు దేరంగుల శ్రీనివాసరావు, రంగిశెట్టి దుర్గాప్రసాద్, యర్రంశెట్టి నాగబాబు, బొమ్మిరాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే పరమావధి

గడపగడపలో ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

చందర్లపాడు(నందిగామ టౌన్): ప్రజా సంక్షేమమే పరమావధిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్ల పాలన సాగిందని శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు అన్నారు. చందర్లపాడు మండలం తోటరావులపాడు గ్రామంలో మంగళవారం ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామంలో గడపగడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి సంక్షేమ పథకాల అమలు తేదీలతో కూడిన క్యాలెండర్‌ను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ములకలపల్లి లక్ష్మి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ములకలపల్లి కృష్ణమోహన్, మౌలేశ్వరరావు, వైఎస్ఎన్ ప్రసాద్, పలువురు నాయకులు, వలంటీర్‌లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం

ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



చందర్లపాడు మండలం కాండ్రపాడులో మందులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

నందిగామటౌన్: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నిరుపేదలకు మెరుగైన ఉచిత వైద్యం అందించటమే లక్ష్యంగా పని చేస్తున్నారని శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు అన్నారు. నందిగామ పట్టణంలోని 17,18 సచివాలయాల పరిధిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు పాకాలపాటి కిరణ్, ఓర్సు లక్ష్మి, కౌన్సిలర్లు బాపట్ల సాంబయ్య, బండారు గంగమ్మ, ఏఎంసీ చైర్మన్ మహ్మద్ మస్తాన్, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, నాయకులు మందా మరియమ్మ, బండారు వెంకట్రావ్, కమిషనర్ జయరాం, వైద్యారోగ్య సిబ్బంది, వలంటీర్‌లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

కాండ్రపాడులో...

చందర్లపాడు మండలం కాండ్రపాడు గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని మంగళవారం ఎమ్మెల్యే జగన్‌మోహనరావు ప్రారంభించారు. అనంతరం శిబిరం వద్ద ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి రోగులకు మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండా కృష్ణారెడ్డి, కమతం నర్సిరెడ్డి, వైఎస్ఎన్ ప్రసాద్, నెలకుదిటి శివనాగేశ్వరరావు, రమణారెడ్డి, వైద్యారోగ్య సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్‌లు పాల్గొన్నారు.

పరిటాలలో...

పరిటాల(కంచికచర్ల): గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నివసించే ప్రతి పేదవారికి నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి రూపకల్పన చేశారని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు అన్నారు. మండలంలోని పరిటాల ఎంపీపీ స్కూల్‌లో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలకు రోగాలబారిన వారికి కార్పొరేట్ తరహాలో మెరుగైన వైద్యం ఉచితంగా అందించాలనేదే సీఎం జగన్ తపన అన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనేదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మునగ ఆకుతో తయారు చేసిన పోషకాహార స్టాళ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచి యద్దనపూడి ఆనందజ్యోత్స్న, జెడ్పీటీసీ సభ్యురాలు వేల్పుల ప్రశాంతి, వైస్ ఎంపీపీ బండి మల్లికార్జునరావు, ఎంపీటీసీ సభ్యులు కర్ల రాధిక, హుస్సేన్‌బీ, సొసైటీ అధ్యక్షుడు మాగంటి వినయభూషణరావు, వైఎస్సార్ సీపీ నాయకులు చింతా రవీంద్రనాథ్, యద్దనపూడి విజయారావు, మార్త శ్రీనివాసరావు, జమలయ్య, వేల్పుల రమేష్, పరిటాల రాము, వైద్యులు కె.మధురిమ, జెస్సీ లివింగ్ ఫెయిత్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తారాబీ, గ్రామ సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

అనిగండ్లపాడులో...

అనిగండ్లపాడు(పెనుగంచిప్రోలు): పేద ప్రజలకు మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చరిత్రాత్మకమని ఎంపీపీ మార్కపూడి గాంధీ, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి అన్నారు. మండలంలోని అనిగండ్లపాడు గ్రామ సచివాలయం-2 పరిధిలో మంగళవారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. శిబిరం వద్ద ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. రోగులకు పరీక్షల అనంతరం మెడికల్ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బి.జ్యోతిబ్రహ్మం, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కనకపూడి భాస్కరరావు, సొసైటీ అధ్యక్షుడు పిడికిటి కోటేశ్వరరావు, వైద్యులు సుజన, నాగరాణి, సింధూర తదితరులు పాల్గొన్నారు.



పేటలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో కిట్లను అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర

జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు రక్ష

జగ్గయ్యపేటఅర్బన్: అన్ని వర్గాల ప్రజలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. పట్టణంలోని 10 వ సచివాలయం పరిధి లోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్‌లో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో మొత్తం 10 మంది డాక్టర్లు పాల్గొని 200 మందికి పరీక్షలు నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ మల్లేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ మానేపల్లి బ్రహ్మం, మున్సిపల్ వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, షేక్ హఫీజున్నీసా ఫిరోజ్, కౌన్సిలర్ పందుల రోశయ్య, మున్సిపల్ అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

గండ్రాయి(జగ్గయ్యపేట): జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ వైద్యాధికారి అనిల్‌కుమార్ అన్నారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సచివాలయం-2 పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. అనంతరం రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కొత్తపల్లి లూర్దుమేరి, ఉప సర్పంచ్ రాజు, ఏఎంసీ డైరెక్టర్ నరసింహారావు, వైద్యులు స్రవంతి, కీర్తిరెడ్డి, నాయకులు నారసాని రాంబాబు, యలమందరావు, వైద్య సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్‌లు పాల్గొన్నారు.



గండ్రాయిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో మందులు పంపిణీ చేస్తున్న వైద్యులు

నేడు పేట బాలికల హైస్కూల్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష

జగ్గయ్యపేటఅర్బన్: పట్టణంలో బుధవారం స్థానిక నకాశిబజారులో ఉన్న 11 వ సచివాలయం పరిధిలో నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం స్థానిక జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్‌లో జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ సీహెచ్ నాగమల్లేశ్వరరావు మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్భసంచి సంబంధిత వ్యాధులకు, గుండెకు సంబంధించిన పరీక్షలు, పిల్లలకు సంబంధించిన పరీక్షలు, కంటికి సంబంధించిన పరీక్షలు తదితర మొత్తం 16 రకాల వైద్య పరీక్షలు నిర్వహించనున్నారని తెలిపారు.

నేడు కొణకంచిలో...

కొణకంచి(పెనుగంచిప్రోలు): మండలంలోని కొణకంచి సచివాలయం-2 పరిధిలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఎస్వీ ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరంలో స్పెషలిస్ట్ వైద్యులు పాల్గొంటారని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు పేరకలపాడులో...

కంచికచర్ల: మండలంలోని పేరకలపాడు ఎంపీయూపీ స్కూల్‌లో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీఓ కానూరు శిల్ప మంగళవారం తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పాల్గొంటారని, శిబిరంలో ఏడు రకాల వైద్య పరీక్షలు చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పేదల ముంగిట కార్పొరేట్ వైద్యం

జుజ్జూరు(వీరులపాడు)మండలంలోని తాటిగుమ్మి గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని మంగళవారం ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహనరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో పట్టణాలలో ఉండే వారికి మాత్రమే మెరుగైన వైద్య సేవలందేవని, కానీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గ్రామీణ ప్రాంత ప్రజలకు సైతం ఇంటి వద్దనే నాణ్యమైన ఉచిత వైద్యం అందుతోందని తెలిపారు. గ్రామాలలో వైద్యారోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పలు రకాల పరీక్షలు చేయటమే కాకుండా గ్రామంలో ఏర్పాటు చేసే ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్యులు పరీక్షించి మందులు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కోటేరు లక్ష్మి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, సర్పంచ్ పలకా మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు యాదాల సుజాత, నాయకులు రాఘవరెడ్డి, వైద్యాధికారులు దీపిక, గౌతమ్, ఎంపీడీవో అరుంధతీ దేవి, సచివాలయ ఉద్యోగులు, వైద్యారోగ్య సిబ్బంది, వలంటీర్‌లు పాల్గొన్నారు.



తాటిగుమ్మిలో జేఏఎస్ శిబిరంలో రోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

మాతా అన్నపూర్ణేశ్వరీ...పాహిమాం



పెనుగంచిప్రోలులో అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారు



నందిగామలో లలితా త్రిపుర సుందరీ దేవిగా త్రిశక్తి పీఠంలోని దుర్గమ్మ అమ్మవారు



నందిగామలో గాయత్రీ దేవిగా దర్శనమిస్తున్న మరిడి మహాలక్ష్మి అమ్మవారు



మక్కపేటలో అయ్యప్ప ఆలయంలో అన్నపూర్ణదేవిగా...

పెనుగంచిప్రోలు: దసరా నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మూడవరోజు మంగళవారం పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా శ్రీతిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో కుంకుమ పూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఏఈఓ తిరుమలేశ్వరరావు, ఉమాపతి, అధికారులు, పలువురు దంపతులు పాల్గొన్నారు. తూర్పు బజారులో శ్రీదుర్గామల్లేశ్వరి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నవరాత్రుల పందిరిలో అమ్మవారిని అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులు విశేషంగా దర్శించుకున్నారు. శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.

పలు రూపాలలో దర్శనమిచ్చిన అమ్మవారు

నందిగామ: డివిజన్ వ్యాప్తంగా దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా మూడో రోజైన మంగళవారం అమ్మవార్లు పలు ఆలయాలలో పలు రూపాలలో భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణంలోని కన్యక పరమేశ్వరి అమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి విశేష పూజలు, హోమాలతో పాటు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. శుక శ్యామలాంబ అమ్మవారు లలితా త్రిపుర సుందరీ దేవిగా దర్శనమిచ్చారు. మరిడి మహాలక్ష్మి అమ్మవారు గాయత్రీ దేవిగా భక్తులను అనుగ్రహించారు. మండలంలోని అంబారుపేటలో శ్రీ సత్యమ్మ అమ్మవారు గాయత్రీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. పల్లగిరి గట్టుపై గల త్రిశక్తి పీఠంలోని కనకదుర్గ అమ్మవారు లలితా త్రిపుర సుందరీ దేవిగా దర్శనమిచ్చారు. పట్టణంలోని పలు కూడళ్లలో, మండల పరిధిలోని పలు గ్రామాల్లోని మండపాల్లో ఏర్పాటుచేసిన అమ్మవార్ల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసరా మహోత్సవాలను పురస్కరించుకొని బతుకమ్మల సంబరాలు సందడిగా సాగుతున్నాయి.

కాదంబరి ఆశ్రమంలో...

పట్టణ శివారు అనాసాగరం సమీపంలో గల కాదంబరి శ్యామక ఆశ్రమంలో మూడో రోజు అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు, పలు రకాల లోకశాంతి హోమాలు నిర్వహించారు. ఆశ్రమ పీఠాధిపతి దేవి పర్యవేక్షణలో ఈ పూజా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

అల్లూరులో...

వీరులపాడు: మండలంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా సాగుతున్నాయి. మహోత్సవాలలో భాగంగా మంగళవారం ఆయా గ్రామాలలోని ఆలయాలు, ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. మండలంలోని అల్లూరు గ్రామంలో సీతారామచంద్ర స్వామి సహిత మహాలక్ష్మీ అమ్మవారి ఆలయంలో అమ్మవారిని మంగళగౌరీ దేవిగా అలంకరించారు. ఆలయ ధర్మకర్తలు అల్లూరు భాస్కరరావు, అంజనాదేవి దంపతులు అమ్మవారికి విశేష పూజలు చేశారు. జుజ్జూరు గ్రామంలో ఆర్యవైశ్య సామాజిక వర్గం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని విశేషంగా అలంకరించి పూజలు చేశారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మండపాల వద్ద అన్నదానాలు

వత్సవాయి: దేవీశరన్నవరాత్రులలో భాగంగా మంగళవారం అమ్మవారు భక్తులకు అన్నపూర్ణదేవిగా దర్శనమిచ్చారు. కొన్ని గ్రామాలలో మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మక్కపేటలో ప్రసన్నాంజనేయస్వామి, అయ్యప్ప ఆలయం, మంగొల్లు రామాలయం, భీమవరం, వత్సవాయి, దబ్బాకుపల్లి, పోలంపల్లి, కంభంపాడు తదితర గ్రామాలలో అమ్మవారి మండపాల వద్ద సాయంత్రం సమయాల్లో మహిళలు, రంగురంగుపూలతో అందంగా బతుకమ్మలను తయారు చేసి ఆడి పాడుతున్నారు. అనంతరం స్థానికంగా ఉన్న చెరువులు, మునేటిలో నిమజ్జనం చేస్తున్నారు.

జగ్గయ్యపేటలో...

జగ్గయ్యపేటఅర్బన్: శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా మూడవ రోజైన మంగళవారం పట్టణంలోని పలు ఆలయాలలో అమ్మవారు శ్రీఅన్నపూర్ణదేవిగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. స్థానిక నకాశిబజారులో శ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయంలో ఉదయం వేదపండితులు బ్రహ్మశ్రీ మహంకాళి రామప్రశాస్త్రి ఆధ్వర్యంలో శ్రీచండీ మూలమంత్ర సహిత రుద్రహోమం అత్యంత వైభవంగా నిర్వహించారు. అద్దాలబజారులో శ్రీమహాలక్ష్మి అమ్మవారి వెండి దేవాలయంలో నిర్వహించిన లక్ష్మీగణపతి, చండీ మూలమంత్ర సహిత శ్రీమహాలక్ష్మి హోమాలలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. దుర్గాపురంలో ఉన్న శ్రీదుర్గామల్లేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారు శ్రీగాయత్రీదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. అర్చకులు చింతా శివరామశర్మ అధ్వర్యంలో అమ్మవారికి అభిషేకాలు, కలశస్థాపన, శ్రీచక్ర కుంకుమ పూజ, చండీ హోమం నిర్వహించారు. చెరువుబజారులో ఉన్న శ్రీరేణుకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శ్రీసోమవంశ సహస్రార్జున క్షత్రియ(ఖత్రి) సమాజ్ ఆధ్వర్యంలో, అద్దాలబజారులో ఉన్న శ్రీకన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఇంకా పలు అమ్మవారి ఆలయాలలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు.

అన్నపూర్ణా దేవి అలంకారంలో దుర్గమ్మ..

జగ్గయ్యపేట: దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం అమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. షేర్‌మహ్మద్‌పేట, గౌరవరం, బలుసుపాడు, ధర్మవరప్పాడుతండా, జయంతిపురంలో అమ్మవారి విగ్రహాలకు గాయత్రీ మాతగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు.



షేర్‌మహ్మద్ పేటలో గాయత్రి మాతగా...



అల్లూరు సీతారామచంద్ర స్వామి ఆలయంలో...



పేటలోని శ్రీదుర్గామల్లేశ్వరస్వామి ఆలయంలో...

తలెత్తుకునేలా సీఎం జగన్ పాలన

వైఎస్సార్ సీపీ రీజనల్ కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్



వై ఏపీ నీడ్స్ జగన్ అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రాజశేఖర్, వేదికపై ఎమ్మెల్యే జగన్‌మోహనరావు, పార్టీ నాయకులు

నందిగామటౌన్: మనమంతా తలెత్తుకునేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారని, ఐక్యంగా పని చేసి రానున్న ఎన్నికలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని అందిద్దామని శాసనమండలి సభ్యుడు, వైఎస్సార్ సీపీ రీజనల్ కోఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ అన్నారు. స్థానిక శ్రీకరం కల్యాణ మండపంలో మంగళవారం రాత్రి శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంపై ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి అధికారంలోకి వస్తేనే ప్రజా సంక్షేమ పథకాలు అమలవటంతో పాటు ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసే వరకు ప్రతి ఒక్కరూ శక్తి వంచన లేకుండా పని చేయాలని కోరారు. ఎమ్మెల్సీ అరుణకుమార్ మాట్లాడుతూ వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం విధివిధానాలను వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు గాదెల వెంకటేశ్వరరావు, వేల్పుల ప్రశాంతి, ముక్కపాటి నరసింహారావు, అమర్లపూడి కీర్తి సౌజన్య, నాలుగు మండలాల వైఎస్సార్ సీపీ కన్వీనర్‌లు దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, మంచాల చంద్రశేఖర్, వేమా సురేష్‌బాబు, నన్నపనేని నరసింహారావు, ఆవుల రమేష్‌బాబు, కందుల నాగేశ్వరరావు, పలువురు పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.